# దొంగ

కలువకొలను సదానంద

అసంఖ్యాకమైన విద్యుద్దీపాలు - చీకటిపిల్ల పెట్టుకున్న సొమ్ముల్లా ధగధగలాడిపోతున్నాయి. బజారులో - ముందుకు కదిలేందుక్కూడా వీల్లేనంత రద్దీగావుంది. ఇసుకవేస్తే రాలనట్లుంది జనసమ్మర్దం. కేకలతో, చీత్కారాలతో, అట్టహాసాలతో చెవులుగింగురుమంటున్నాయి.

రోడ్డుమధ్య సమూహాన్ని విడిచి. ఆవైపూ ఈవైపూ- ఈ చివరినుండి ఆ చివరివరకు ఒక్క అడుగుమేరకూడా ఖాళీ లేకుండా ఒకదానికొకటి ముడిపెట్టినట్లు యిరుకుగా నెలకొని, కళ్ళకు మిరుమిట్లుగొలుపుతున్నై దుకాణాలు. గోడలమీద పెద్దపెద్ద అక్షరాలతో "పువ్వుపల్లకి సేవ" అన్న వాల్‌పోస్టర్లు- ఆ గోడలక్రిందనే నానారకాల జూదాలు, వ్యభిచారుల స్వైరవిహారాలు, తాగుబోతుల పరుషవాక్యాలు మట్కాజూదగాళ్ళ మంతనాలు - ఈ అర్థరాత్రి ఏ మారుమూలల్లో ఎటువంటి పాపాలు జరుగుతున్నాయో - వీటినంతా చూచీ చూడనట్లు పల్లకిలో ఊరేగుతున్నాడు సర్వాంతర్యామి.

* * *

దూరంగా బ్యాండు సంగీతం సన్నసన్నగా వినిపిస్తోంది- పూలపల్లకి ఆ చివర కనిపించింది.

ఉత్సవానికి ముందుగా కొయ్యగుర్రాలు అడుతూవస్తున్నాయి ప్రేక్షకుల దృష్టి తేరుమీదకాక, ఈ గుర్రాల ఆటమీదకి మరలింది. గుర్రాలు నేత్రానందంగా ఆడుతోంటే - లయబద్ధంగా మ్రోగుతోన్న డోలుశబ్దం శ్రవణానందంగా వుంది. అక్కడక్కడా ఆగి ఆడుతూ ముందుకు సాగిపోతున్నాయి గుర్రాలు.

చిన్నగా కదిలివస్తోంది తేరు. ఒక్క అడుగు ముందుకు కదిలేందుకే కొన్ని నిమిషాలు పడుతున్నై. మెల్ల మెల్లగా దృష్టి దగ్గరగా వస్తోంది. ప్రజల్లో సంచలనం, ఉత్సాహం! అందరి చూపులూ తేరుమీదే!

పల్లకిని దట్టంగా కట్టేసివున్నాయి పూలు. బంతులు బంతులుగా వేలాడుతున్నాయి. దేదీప్యమానంగా వెలిగిపోతూ దేవలోకపు నమూనాలా వుంది. గుప్పుమంటూ చుట్టుకొంటున్నై సువాసనలు.

జనం ముందుకు విరగబడ్డారు. త్రోపుడు ఎకువైంది. ఒకరినొకరు తిట్టుకున్నారు. తన్నుకున్నారు. ముందుకూ వెనక్కూ తోసుకున్నారు.

సమూహగర్భంనుంచి- బలిపశువు ఆర్తనాదంచేసినట్లు ఒక కేకవినిపించింది. కండలుతిరిగిన ఒక బలకాయుడు తన బాహుబలంతో జనాన్ని అటూయిటూతోసి, సందడిలో గుక్కతిరక్కుండా గిజగిజలాడిపోతూన్న ఒక అయిదేళ్ళ పిల్లను పైకెత్తుకొన్నాడు- అతనికళ్ళు జిగేల్‌మన్నాయి. ఆ పిల్ల ఒంటినిండుగా నగలే!...

సమూహాన్నంతా ఒకసారి అవలోకించాడు ఆ వ్యక్తి. తేరు అందరిదృష్టినీ అయస్కాంతంలా ఆకర్షించివుంది. ఒకరి గొడవలతో ఒకరికి పనిలేదు.

అతడు తన తలగుడ్డను విప్పి ఆ పిల్లమీద కప్పాడు. జనాన్ని దాటుచేసుకొని తొందర తొందరగా ఊరిబయటికి వెళ్ళిపోయాడు. రైలుకట్ట పక్కనే నడిచి కూలీలగూడేనికి యివతల కొంతదూరంలో ఆగి ఓసారి చుట్టూ కలయజూశాడు. మొండిధైర్యాన్నితెచ్చుకొని- భయంతో క్యారుమంటూ అరిచిన ఆ పిల్లనోటిని చేతితో అదిమిపట్టి, రైలుకట్ట కింది తూములోపలికి జొరబడ్డాడు.

న్యాయానికిలేని కళ్ళు చీకటికున్నాయి. అయితే దానికి నోరులేదు.

* * *

నల్లని పొగను పైకిచిమ్ముతోన్న కిరసనాయిలుదీపం చుట్టూ పెద్ద గుంపు.

"కాయ్‌రాజా కాయ్! వారివారి అదృష్టం! పావలా - అర్థరూపాయ్- రూపాయ్! మోసంలేదు, దగాలేదు, వారివారి అదృష్టం! పెట్టూ-పెట్టూ-"

డబ్బా డబడబ మోగింది. డబ్బులు గల్లుగల్లున రాలాయి.

హృదయంలోని విచారాన్ని నిట్టూర్పుతో జోడించి- "ఎర్ర గుండు పావలా!" అంటూ చివరి పావలాను పడేశాడు రంగడు.

"ఔర్ బెట్! క్లావర్ ఖాళీ!"

డబ్బులుకురవడం ఆగిపోయిన తర్వాత-బోర్లించివున్న డబ్బా పైకిలేచింది.

"డబుల్ ఆటిన్, సింగల్ డైమండ్!"

రంగడి హృదయంలోంచి యింకో నిట్టూర్పు!

మళ్ళీ ఆశతో జేబు తడుముకొన్నాడు. అందులో యింకేమీ

లేదు, ఒక్క బీడీతప్ప. కాస్సేపు అలాగేకూర్చుని మోకాళ్ళు పట్టుకొని బద్ధకంగా లేచాడు. తిమ్మిరెక్కిన కాళ్ళను ఒకమారు జాడించుకొన్నాడు. అక్కడ వుండలేక దూరంగా నడిచివెళ్ళి బీడీవెలిగించి గట్టిగా దమ్ములాగుతూ కరెంటు కంబానికి ఆనుకున్నాడు.

ఇరవైఅయిదేళ్ళ వయస్సు.

మురికి పేరుకొన్న నల్లనిశరీరం, అంట్లుకుట్టిన నిక్కరు, చిరుగుల పాతచొక్కా. జీబురుతల, లోతుకుపోయిన కళ్ళు, ఆ కళ్ళల్లోని నిరాశ - కటిక పేదవాడని, దౌర్భాగ్యుడనీ చెప్పకనే చెబుతున్నై.

పెదవులు చుర్రుమంటుంటే గట్టిగా చివరిదమ్ములాగి, ఆ చిన్నముక్కను అవతల పారేశాడు. కాలి బొటనవేలితో నేలను గోగుతూ, తలెత్తి కరెంటుదీపానికేసి చూస్తూ, ఏదో ఆలోచించుకోసాగాడు.

- దరిద్రుడు, ధనికుడు అని - భగవంతుడెందుకు మానవులను రెండు తెగలుగా పుట్టించాడు? పేదవాడు. భాగ్యవంతుడు అన్న రెండు వర్గాలమధ్య అగాధాలను సృజించి, ఒకవైపు స్వార్థం, అత్యాశ,







## కుమారి ప్రియలక్ష్మి
## - కూచిపూడినాట్యరంగ ప్రవేశం

కుమారి ప్రియలక్ష్మి శ్రీ వరాహగిరి ప్రభాకరరావు గారి కుమార్తె. నాట్య ప్రవీణ శ్రీమతి కె. సూర్యశ్రీ వద్ద ఈమె కూచిపూడి నృత్యాన్ని అభ్యసించింది. కుమారి ప్రియలక్ష్మి కూచిపూడి నాట్యరంగ ప్రవేశం (అరంగేట్రం) మదరాసులోని రాణి సీతై హాలులో జూన్ 20వ తేదీన వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల సమక్షంలో జరిగింది.

ఆ ప్రదర్శనని చూసిన వారందరూ కుమారి ప్రియలక్ష్మి నృత్యాన్ని ప్రశంసించారు. ఆకర్షణీయమైన ముఖారవిందం కలిగి అతి సున్నితమైన హావభావాలని సైతం సునాయాసంగా ప్రదర్శించిన కుమారి ప్రియలక్ష్మికి కూచిపూడి నాట్యరంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉన్నది. □

కుత్సితం, క్రౌర్యం.... మరోవైపు నైరాశ్యం, నిస్పృహ, దారిద్ర్యం, మార్దవం తాండవమాడుతూండగా అజ్ఞాతంగావుండిచూస్తూ వినోదించ డానికా!

సందడిలోవున్న దుకాణాల వరుసను అవలోకించాడు రంగడు.

ఎన్నివిధాల వ్యాపారాలు!

లాభాలు గుంజేస్తున్నాయి!....

* * *

ఈ పుష్పపల్లకి ఊరేగింపు పూట ఏదైనా చిన్నవ్యాపారం చేదామన్న ఊహ తనకూ కలుగకపోలేదు.

టెంకాయలో, అరటిపళ్ళో, బొరుగులో, శనగలో... ఏదో ఒకటి....

అందుకే నిన్నటిరోజు రమణయ్యను తనకివ్వవలసిన వంద రూపాయలూ అడిగాడు పెట్టుబడికింకకి.

తన వంద! తన కష్టార్జితం! రెణ్ణెల్లపాటు ఆకలికిసైతం ఓర్చుకొని, దర్భిప్పమని నోరెత్తిఅయినా అడక్కుండా రమణయ్య కొట్లో పనిచేసినబాపతు డబ్బులు!

అంతమాత్రానికే రమణయ్య అంతెత్తున లేచాడు. ఏవో కుంటి సాకులు చెప్పాడు. మాటామాటా పెరిగింది.

"అయితే యివ్వరన్నమాట!"

"ఇప్పుడు నాదగ్గిర లేదన్నాగా!"

"ఇవ్వరా!"

"లేదు!"

రంగడికి ఉద్రేకం పొంగుకొచ్చింది. కోపం, ఏడుపు ఒకేసారి ముంచుకొచ్చాయి. ముఖం ఎరుపెక్కింది. ఉక్రోషంతో అకులా ఆడిపోయాడు.

"నువ్వే వుంచుకుని పొట్ట యింకాస్త పెంచు. ఒక ముష్టి వాడికిచ్చేశానమకుంటాను" అనేసి పోతూపోతూ - "ఎందరినోళ్ళు కొట్టి కూడబెట్టావో యిలా!" అన్నాడు రోషం పట్టలేకుండా.

అధముడు ఒక్కమెట్టు పైకి వెళ్ళబోతే - ఎక్కనివ్వకుండా కిందికి తంతాడు ఉన్నతుడు!

ఉదయం రెండుజాముల పొద్దెక్కినా లేవకుండా ముసుగుకప్పు కొని యింట్లోనే పడుకొన్నాడు రంగడు.

"ఏమిట్రా యింకా పడుకునేవున్నావ్ - కొట్టుకెళ్ళకుండా!" అంది అతని ముసలి తల్లి.

ఆమెకు ఏమీచెప్పలేదు. చెప్పడానికి మనస్కరించలేదుకూడా "వెళ్తాలే, నువ్వూరుకో!" అన్నాడు విసుగ్గా.

మధ్యాహ్నం లేచి గంజితాగి- బస్టాండ్‌దగ్గర, రైల్వేస్టేషన్‌లో తిరిగి రాత్రయ్యేసరికి మూడురూపాయల కూలీ సంపాదించాడు.

ఆ మూడురూపాయలు కూడా క్షవరం!

ఆశపడి ఆటలోకూర్చున్నాడు. వచ్చినట్టేవచ్చి మొత్తంగా వూడ్చుకుపోయింది.

* * *

చిన్న కునుకువచ్చి ముందుకుతూలాడు రంగడు. వెంటనే సర్దుకొని నిలబడ్డాడు. నిద్రొస్తోంది. ఆవులించాడు. అక్కడినుండి కదిలి జనసమూహాన్ని చీల్చుకుంటూ చిన్నగా నడిచిపోతున్నాడు. బజారుదాటుకొని ఊరిచివరికి వచ్చాడు. అంతా నిర్జనంగా, నిశ్శబ్దంగా వుంది. బజారువీధుల్లోవున్న రద్దీ, సందడి, త్రొక్కిడీ - యిక్కడ మచ్చుకైనాలేవు.

కూతవేటు దూరంలోవుంది తన తాటాకుల గుడిసె. తనతల్లి తనకోసం కళ్ళు కాయలుచేసుకొని ఎదురుచూస్తుంటుంది- పాపం!

తెల్లవారడానికింకా రెండు మూడు గంటల వ్యవధివుంటుంది.

చల్లటిగాలి! చలి!... దూరాన- అంతులేని ప్రణావాహినిమధ్య

రణగొణధ్వనులు ఎండుటాకుల చప్పుడులా వినిపిస్తున్నాయి.

సన్నటి ఏడుపు!

స్పష్టంగా వినిపిస్తోంది.

ఎక్కడ?—

సమీపంలోనే ఎక్కడో....

అతని కళ్ళు నాలుగువైపులా వెతికాయి.

కాస్తదూరంలో - లైటు స్తంభం ప్రక్కనుండి ఏడుస్తూ చిన్నగా నడిచివస్తోంది ఆయిదేళ్ళ పసిపిల్ల.

ఆశ్చర్యంగా దగ్గరికెళ్ళాడు రంగడు.

తేరిపారచూచి "ఏందిపాపా ఏడుస్తున్నావు?" అంటూ దగ్గరికి తీసుకున్నాడు. ఆశ్చర్యపోయాడు.

రమణయ్యగారి కూతురు- బుజ్జీ!

ఇక్కడికెలావచ్చింది?

ఏం జరిగింది?

విలువైన ఉడుపుల్లోవుంది బుజ్జీ. రోజూలాగా ఆభరణాలు లేవు.

"ఎందుకమ్మా ఏడుస్తున్నావ్?"

తనకు పరిచితుడైన రంగణ్ణిచూసి మరీ వెక్కి-వెక్కి ఏడ్చింది బుజ్జీ.

రంగడికి జాలివేసింది. "ఇంటికెళ్దాం రామ్మా!" అన్నాడు మృదువుగా. చేతుల్లోకి తీసుకున్నాడు. పైకెత్తుకున్నాడు.

పొంగివస్తున్న ఏడుపును ఆపుకోలేకపోతోంది పసిపిల్ల. "ఊరుకోమ్మా, ఊరుకో! ఇంటికెళ్తున్నాంగా?.... అంటూ బుజ్జగిస్తూ- మళ్ళీ బజారువేపు నడిచాడు రంగడు.

• • •

బాలభానుని కిరణాల పదునుకు భయపడి దూరదూరంగా పారిపోతున్న మేఘాలంతోపాటు - ఉత్సవానికొచ్చిన జనం చెల్లా చెదరైపోతున్నారు.

నిద్రలేమిచేత కళ్ళెరుపెక్కిన జానపదులంతా నీరసంగా వెళ్ళిపోతున్నారు:

వీధులన్నీ పలుచబడిపోతున్నాయి.

బజారులో రోడ్డువార అంగళ్ళన్నీ ఒక్కటొక్కటిగా లేచి పోతున్నై...

పల్లెపడుచుల పెదవులపైని చిరునవ్వులు, యువకుల ప్రేమ వ్యవహారాలు, పామరుల బోళానవ్వులు, నాగరికుల చీదరింపులు, ముష్టివాళ్ళ ప్రార్థనలు, జేబుదొంగల విహారాలు, పోలీసువాళ్ళ దబాయింపులూ- యిప్పుడు లేవు.

వింతలూ, వినోదాలూ మాయమైపోయాయి.

అంతా ఒక్కరాత్రి సంబరం.

మళ్ళీ మామూలే!

నిన్న మధ్యాహ్నం వెళ్ళిన రంగడింకా రాకపోవడానికి కారణ మేమిటో?— ముసలావిడ మాతృహృదయం తహతహలాడిపోతోంది. వాకిట్లోనుంచొని, కొడుకు వస్తున్నాడా లేదా అని రోడ్డుమీదికి చూస్తోంది.

ప్రొద్దు క్రమంగా పైకెక్కుతోంది.

ఎండ వేడెక్కుతోంది.

ఇంతవరకూ రంగడు రాలేదు.

ముసలావిడ ఆరాటం ఎక్కువైపోతోంది.

రోడ్డుమీదికి వెళ్ళి నిలబడింది.

ఊహుఁ! రంగడు కనిపించడంలేదు.

ఎవడో పరుగెత్తుకొస్తున్నడు?— గంగులా?

ఔను—గంగులే!

వాణ్ణి అడిగితే ఏమైనా చెబుతాడేమో!

దగ్గరకురానీ—అడగొచ్చు!

రానేవచ్చాడు గంగులు రొప్పుకుంటూ

ముసలామె అడగబోతుంటే వాడేఅన్నాడు ఆదుర్దాగా.... "పెద్దమ్మా, పెద్దమ్మా! రంగడు రమణయ్యబాబుగారి చిన్నమ్మాయి ఒంట్లో నగలు దొంగిలించాట్ట! పోలీసులు వాణ్ణి లాకప్‌లోపెట్టారు.."

వృద్ధురాలు పిడుగుపాటులాంటి ఆవార్తకు తట్టుకోలేక పోయింది. వెర్రెత్తినదానిలా కేకపెట్టింది. కాళ్ళు తడబడుతుంటగా ముందుకు నాలుగడుగులు వేసింది. ఊతకర్ర పట్టుజారింది. మనసు ముందుకు పరుగుతీసింది. కాళ్ళు సాగలేదు. కుప్పగా కూలబడిపోయి గోలుగోలున విలపించింది. □

